## ఘనంగా మహిళా వర్సిటీ హాస్టల్ డే వేడుకలు



తిరుపతి విద్య ఏప్రిల్ 22 ప్రభాతవార్త

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో హాస్టల్ డే వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వీసీ ప్రొఫెసర్ ఉమ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ హాస్టల్ జీవితం అద్భుతమైన జ్ఞాపకాలతో నిండినదని, విద్య, అనుభవం, స్నేహ బంధాలు ఇదే సమయంలో ఏర్పడతాయని తెలిపారు. హాస్టల్ జీవితం విద్యార్థుల స్వావలంబనకు, మానసిక బలానికి, స్నేహసంబంధాల పెంపుదలకు సరైన వేదిక అన్నారు. జీవితంలో అనేక సవాళ్లు ఎదురవుతాయనీ, అయితే ప్రతి అడుగులో అప్రమత్తతో, ధైర్యంతో, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను ఛేదించవచ్చన్నారు. అనంతరం విద్యార్థినుల సాస్కృతిక కార్యక్రమాలు డ్యాన్స్‌లు వీక్షకులను ఉర్రూతలూగించాయి. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజిని, వార్డన్ ప్రొఫెసర్ సావిత్రి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక వార్త



## అరటిపండ్ల అలంకారంలో గంగమ్మ దర్శనం



తిరుపతి(రవాణ), ఏప్రిల్ 22ప్రబాతవార్త

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర ఉత్సవాలు ముందు వారంలో రెండవ మంగళవారం అరటిపండ్ల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ఉదయం సాధారణంగా గంగమ్మకు విశేష అభిషేకాలు ,అలంకరణలు చేసిన అర్చకులు అనంతరం ఆలయం గర్భగుడిలోపల, అమ్మవారిని పూర్తిగా దాతలుఇచ్చిన అరటిపండ్లతో అలంకరించారు. ఉదయం 10గంటల నుండి రాత్రి వరకు భక్తులకు దర్శనం చేయించారు. ఆలయ అర్చకులు, ఆలయ ఈఓ జయకుమార్ భక్తులకు సౌకర్యాలు కల్పించారు. మంగళవారం దాతలుగా తిరుపతికి చెందిన భక్తులు లావణ్యారెడ్డి, మహేశ్‌రెడ్డి, టిడి శారదమ్మ, ఎ.జయకుమార్ పాల్గొన్నారు.

# జిల్లా పోలీసుశాఖ ప్రక్షాళన !

**రాజకీయాలకతీతంగా నేడు కౌన్సిలింగ్‌తో పోలీసుల భారీ బదిలీలు**

**-త్వరలోనే ఎస్ఐలు,సిఐల బదిలీ**

తిరుపతి, ఏప్రిల్ 22ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా పోలీసుశాఖ సమూలంగా ప్రక్షాళన దిశగా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఆయన ఆలోచనకు అనుగుణంగా పాలన సాగించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగంలో ఎంతో కీలకమైన స్పెషల్ బ్రాంచ్(ఎస్‌బి)ని పూర్తిస్థాయిలో ఆయన ప్రక్షాళన చేశారు. జిల్లా పోలీసుశాఖలో ప్రజలతో మమేకమై అంతర్గతంగా సమాచారం సేకరించి ఎస్పీకి అందజేయడంలో ఎస్‌బి పాత్ర ప్రత్యేకత. ఈ నేపధ్యంలో ఇక్కడ ఏళ్ళతరబడి పాతుకుపోయిన వారిని బదిలీ చేసి కొత్తవారికి అవకాశం కల్పించారు. ఇప్పుడు జిల్లా పోలీసుయంత్రాంగాన్ని బదిలీలు చేసి మరింత పారదర్శకంగా పాలన సాగించాలనే ధృఢసంకల్పంతో రాజకీయాలకతీతంగా పరిపాలన సౌలభ్యంకోసం ఒకేస్టేషన్‌లో నాలుగేళ్ళు పదవీకాలం పూర్తిచేసుకున్న ఏఎస్‌ఐలు, హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళను తిరుపతి జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్‌లనుండి జిల్లాలోని, పక్కజిల్లాకు బదిలీ చేసేందుకు బుధవారం(నేడు) కౌన్సిలింగ్ సిద్దంచేశారు. ఇప్పటికే వారివారి సొంత జిల్లాలతో కూడిన జాబితాను తయారుచేశారు. ఆయా చోట్ల పనిచేస్తున్న పలువురికి తిరుపతి, తిరుమల డివిజన్‌లలో పోస్టింగ్ ఇప్పించేలా చూస్తున్నారు. పూర్తిగా పాతవారిని స్థానచలనం చేయించడంలో ఆయన నిమగ్నమై పారదర్శకంగా బదిలీలు చేయడం పై పోలీసులు కూడా నోరుమెదపలేని పరిస్థితి. బుధవారం ఉదయం నుండి జరగనున్న తిరుపతి జిల్లాలో పోలీసుల బదిలీల కౌన్సిలింగ్‌లో 393మంది వరకు పోలీసు కానిస్టేబుళ్ళ నుండి ఏఎస్‌ఐల వరకు ఉన్నారు. వీరిలో 27మంది ఏఎస్‌ఐలు ,4మహిళా ఏఎస్ఐలు, 100మందిపైగా హెడ్‌కానిస్టేబుళ్ళు, 170 మంది వరకు కానిస్టేబుళ్ళు, మహిళ కానిస్టేబుళ్ళు తిరుపతి జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్‌ల నుండి మరోచోటికి బదిలీపై వెళ్ళనున్నారు. పూర్తిగా పాతవారిని ప్రక్షాళన చేస్తే తిరుపతి జిల్లాలో పారదర్శక పాలనకు ఎస్పీ హర్షవర్ధన్‌రాజు శ్రీకారం చుడుతున్నారు. పరిపాలన సౌలభ్యంకోసం చేపడుతున్న ఈ బదిలీల్లో రాజకీయ జోక్యం లేకుండా ఈ బదిలీలు జరగడం కొసమెరుపు. ఇదిలా ఉండగా పోలీసుశాఖలో ఇప్పటికే కొంత చెడ్డపేరు, ప్రజలకు సేవలందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్ఐలు, సిఐలు త్వరలోనే కుర్చీలు కదిలించేందుకు ఎస్పీ జాబితా సిద్దం చేసి పై అధికారుల అనుమతికోసం పంపారనేది సమాచారం.

### కుప్పం మున్సిపల్ చైర్‌పర్సన్

# ఎన్నికకు నోటిఫికేషన్

**24లోగా సభ్యులకు నోటీసులు .. 28న ఎన్నికకు ఆదేశాలు !!**

**- కుప్పంలో వేడెక్కుతున్న రాజకీయం..**

**చైర్మన్ పదవికై తెదేపా.. కౌన్సిలర్లు చేజారకుండా వైకాపా !!**



కుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

సిఎం చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన కుప్పం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ నీలంసాహ్ని గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు తగు ఆదేశాలు ఇచ్చారు. ఏప్రిల్ 24వతేది లోగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటీసులను ఫారం -2 రూపంలో అందించాలని ఆదేశించారు. ఈ ఎన్నికల నోటీసును ఎన్నికైన అందరు కౌన్సిలర్లతో పాటు ఎక్స్‌అఫిషియో సభ్యులకు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. చైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహణకు సంబంధించి ఈనెల 28వతేది ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని సూచించారు. ఒకవేళ 28వతేది ఎన్నికల నిర్వహణ సాధ్యపడని నేపథ్యంలో ఈనెల 29వతేది నిర్వహించాలని పేర్కొన్నారు. ఆరోజు కూడా కుదరని పక్షంలో విషయాన్ని రాష్ట్ర ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకువస్తే మరలా మరో తేదీని నిర్ణయిస్తామని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

**చైర్మన్ పదవికై పట్టుబిగిస్తున్న తెదేపా :**

2021 నవంబర్ నెలలో కుప్పం మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగాయి. 25వార్డులకు సంబంధించి ఎన్నికలు జరగ్గా 19 వార్డుల్లో వైఎస్సార్సీ, 6 వార్డుల్లో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు గెలిచారు. మున్సిపల్ చైర్మన్‌గా డా॥ సుధీర్ ఎన్నికయ్యారు. ఆయన గతేడాది డిసెంబర్ నెలలో మున్సిపల్ చైర్మన్ పదవికి, 16వ వార్డు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తూ సిఎం చంద్రబాబునాయుడు సమక్షంలో తెదేపాలో చేరారు. అంతకుముందే వైఎస్సార్సీకి చెందిన 5మంది కౌన్సిలర్లు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ వ్యూహరచనలో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు సమక్షంలో తెదేపాలో చేరారు. వారిలో ఓ కౌన్సిలర్ మరోసారి వైకాపా గూటికే చేరాడు. ప్రస్తుతం 16వార్డు స్థానం ఖాళీగా ఉండగా ఉన్న 24 వార్డుల్లో ప్రస్తుతం అధికార తెలుగుదేశం పార్టీకి 10మంది కౌన్సిలర్లు, వైకాపాకు 14మంది కౌన్సిలర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో తెదేపా చైర్మన్ పదవిని దకి(ం)చుకోవాలంటే మరో ఇద్దరు లేదా ముగ్గురు కౌన్సిలర్ల అవసరం ఉంటుంది. ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఉన్న నేపథ్యంలో మరో ఇద్దరు వైకాపా కౌన్సిలర్లు టచ్‌లో ఉంటే చాలని తెదేపా శ్రేణులు భావిస్తు న్నాయి. మరో పక్క వైకాపా కౌన్సిలర్లు చేజార కుండా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ భరత్‌లు సైతం తమవంతు ప్రయత్నాల్లో ఉన్నారు. ఏది ఏమైనా ప్రస్తుతం కుప్పంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నిక ఇరు రాజకీయ పార్టీలకు ప్రతిష్టగా మారాయనడంలో సందేహం లేదు.

### మాట్రిక్ 4 థర్మల్ డ్రోన్ కెమెరాతో

# అసాంఘిక శక్తుల ఆటలకు అడ్డుకట్ట

**-అర్ధరాత్రి బహిరంగప్రదేశాలపై నిఘా**



తిరుపతి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

తిరుపతి పుణ్యక్షేత్రం ప్రశాంతతను కాపాడటానికి జిల్లా పోలీసులు వినూత్నరీతిలో డ్రోన్ కెమెరాలు వినియోగం పెరిగింది. అర్ధరాత్రి వేళల్లో కూడా తిరుపతి నగరంలోనేగాక శివార్లలో పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా గంజాయి సేవిస్తున్నా, జూదం, మద్యం సేవిస్తున్నవారిని, అనుమానాస్పదంగా తిరుగాడే వారిని కనిపెట్టేందుకు అత్యాధునిక శక్తివంతమైన 4 థర్మల్ డ్రోన్‌లు వినియోగిస్తున్నారు. పగటిపూట నగరంలో ట్రాఫిక్ పర్యవేక్షణ రాత్రిల్లో అల్లరిమూకలు ఆగడాలు, రౌడీయిజం చేసినా, బహిరంగ స్థలాల్లో మద్యం సేవించి రచ్చచేసినా వెంటనే డ్రోన్‌లు నిఘా ఉంచి పోలీసు కమాండ్ కంట్రోల్‌కు సమాచారం అందిస్తాయి. ఆపరిసరాల్లోఉన్న బీట్ పోలీసులు క్షణాల్లో సంఘటనాస్థలికి చేరుకుని చర్యలు తీసుకుంటారు. రాష్ట్రంలోనే మొట్టమొదటి సారి రాత్రి వేళల్లో డ్రోన్ కెమెరాలు వినియోగం తిరుపతి పోలీసులదే. సోమవారం అర్ధరాత్రి నగర శివారుప్రాంతంలో రహస్యంగా పదిమంది వరకు కూర్చుని మద్యం, గంజాయి సేవిస్తూ ఉండటంతో మాట్రిక్ థర్మల్ డ్రోన్ కెమెరా కంటపడ్డారు. పోలీసులు అక్కడకు చేరుకునేలోపు పరుగులు తీశారని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. నగరంలో శివార్లలో ఎవరైనా ఆగడాలు చేసినా, అర్ధరాత్రిల్లో మద్యం సేవించినా డ్రోన్ కెమెరాల నిఘాతో కనిపెట్టేస్తామని పోలీసులు చెబుతున్నారు.

### భూసేకరణ, నిర్మాణ పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి



తిరుపతి కలెక్టరేట్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త ః జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టు పనులు, సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక బద్ధంగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు రైల్వే ప్రాజెక్టు పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో నేషనల్ హైవే పీడీలు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర, మీనా, సూళ్ళూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీవోలు కిరణ్మయి, భానుప్రకాష్‌రెడ్డి సంబంధిత మండలాల తహ శీల్దార్లు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కోసం చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. శ్రీ కాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించి భూసేకరణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సమావేశంలో నేషనల్ హైవే పీడీలు తిరుపతి వెంకటేష్, నెల్లూరు ఎంకే చౌదరి, డెప్యూటీ తహశీల్దార్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ గొడవలు !

**వైసిపి,టిడిపి అభిమానుల పరస్పరదాడులు**

**ప్రశాంత నగరంలో హద్దుమీరుతున్న పరిస్థితులు**



ప్రభాతవార్త-తిరుపతి:

ప్రశాంతవాతావరణంనెలకొనిఉండే తిరుపతి నగరంలో రాజకీయ ఫ్యాక్షన్ రగడకు పరిస్థితులు దారితీసేలా మారాయి. ఒకప్పుడు రాజకీయనేతల గొడవలు, కక్షలు, కార్పణ్యాలు ఎన్నికల సమయంలోనే తలెత్తేవి. ఇప్పుడు తిరుపతిలో ఎలాంటి ఎన్నికలు లేకున్నా కొందరు రాజకీయ ముసుగులో దాడులకు పాల్పడి నగర ప్రశాంతతకు భంగంకలిగిస్తున్నారు. ఒకపార్టీనేతలపై మరో పార్టీవాళ్ళు ప్రత్యర్థులుగా మారి కత్తులతో ,కర్రలతో రాళ్ళతో దాడికి దిగడం నగరజనం భయపడే పరిస్థితులు కలుగుతున్నాయి. ఆధ్యాత్మికనగరం తిరుపతిలో ఒకటవ వార్డులోని మిట్టూరులో ఆదివారం రాత్రి రాములవారి కల్యాణోత్సవం అనంతరం ఊరేగింపు నిర్వహించారు. ఈ దేవుని ఊరేగింపులో రాములవారికి హారతి ఇచ్చే విషయంలో అటు టిడిపి ఇటు వైసిపి అబిమానులు, ద్వితీయశ్రేణి నేతలు పరస్పరం పాతకక్షలతో కత్తులతో దాడులు చేసుకోవడం హడలెత్తించింది. ఈ దాడుల్లో టిడిపి వర్గానికి చెందిన వెంకటేశ్ అనే ధోని, ఎం.పవన్, కొంతమందికి కత్తిగాయాలయ్యాయి. వైసిపికి చెందిన నేతలు నెల్లూరు వెంకటముని, సాయికుమార్, మునిలక్ష్మి కొంతమంది గాయపడ్డారని పరస్పరం ఆరోపణలు చేసుకున్నారు. ఇదంతా పక్కాపథకం ప్రకారమే దాడులు చేశారని వైసిపి నేతలు ఆరోపిస్తుండగా ఇటీవల వైసిపి నేతల అక్రమాలపై కూటమి పార్టీల నేతలు తీవ్రస్థాయిలో పోరాటం చేస్తుండటం వల్లే ఈ ఊరేగింపులో కుట్రతో కత్తితో దాడిచేశారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. రుయా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేశ్‌ను, ఎం.పవన్‌ను టిడిపి నేతలు నరసింహయాదవ్, రవినాయుడు, బిజి కృష్ణయాదవ్, యశ్వంత్‌రెడ్డి, వెంకటరత్నం, రామారావు పరామర్శించారు. దీనిపై అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా వైసిపికి చెందిన అభిమానులు గాయపడ్డారని ఆ పార్టీ యువనేత అభినయ్‌రెడ్డి ఆరోపించారు. వీరిని ఆయన పరామర్శించారు. ఇప్పుడు ఈ దాడులు ఎక్కడకు దారితీస్తాయనేది నగరజనంలో భయం నెలకొంది. తిరుపతి ప్రశాంతనగరంలో రాజకీయ కక్షలు, రగడలు ఏంటనేది జనం విస్మయం చెందుతున్నారు. ఎన్నికల సమయంలో తలెత్తే గొడవలు ఆ తరువాత సమసిపోతాయనేది కూడా చర్చసాగుతోంది. కాగా 2021 తిరుపతి ఎంపి ఉప ఎన్నికల్లో, తిరుపతి నగరపాలక కౌన్సిల్ మేయర్ ఎన్నికల్లో అప్పటి వైసిపి అధికారపార్టీ అక్రమాలకు, ఏకపక్షంగా వ్యవహరించినా టిడిపి ఇలాంటి కక్షతో దాడులు చేయలేదని టిడిపి నేతలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. దేవుని ఊరేగింపులో జరిగిన దాడుల్లో ఎవరిది తప్పిదమనేది పోలీసుల నిష్పక్షవిచారణ లో తేలాల్సి ఉంది. జిల్లా పోలీసు అధికారులు ఈఘటనపై తీవ్రంగా పరిగణించి దాడికి దిగిన వారిని చట్టరీత్యా చర్యలు తీసుకుంటేగానీ నగరంలో ప్రశాంతత కరువవుతుందని బెంబేలెత్తుతున్నారు.

# ఇసుక ట్రాక్టర్, కారు ఢీ ...

**ముగ్గురికి తీవ్రగాయాలు ...**



దొరవారిసత్రం ఏప్రిల్ 22 ప్రభాతవార్త ;

మండలంలోని టపాయిండ్లు సమీపంలో జాతీయ రహదారిపై ఇసుక ట్రాక్టర్ కారు డీకొని ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం జరిగింది. పోలీసుల సమాచారం మెరకు వివరాలిలా ఉన్నాయి. అక్కరపాక గ్రామానికి చెందిన ఓఇసుక స్మగ్లరుకు చెందిన ట్రాక్టర్ కాళంగినది నుండి ఇసుక లోడ్డుతో సూళ్ళూరుపేట వైపు వెళుతుండగా మార్గమద్యలో టపాయిండ్లు వద్దకు వచ్చేసరికి ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ మధ్యంసేవించి మత్తులో అతివేగంగా డ్రైవింగ్‌చేస్తూ ఉండి ఒక్కసారిగా ట్రాక్టర్ బ్రేక్ వేయడంతో అదేమార్గంలో వెనుకవైపు నుండి వసు_ున్న కారు ప్రమాదవశాత్తు ఇసుక ట్రాక్టర్ కిందకు దూసుకుపోయింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న క్రిష్ణచందు, అతనిభార్య తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకొన్న దొరవారిసత్రం ఎస్సై అజయ్‌కుమార్ తనసిబ్బందితో కలిసి సంఘటన స్థలంకు చేరుకొని క్షతగాత్రులను 108 సహాయంతో చికిత్సనిమిత్తం సూళ్ళూరుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వారిపరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం చెన్నైకు తరలించారు. ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ మద్ద్యంసేవించి అతివేగంగా డ్రైవింగ్‌చేస్తూ బ్రేక్‌వేయడం వల్లన ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. దొరవారిసత్రం ఎస్సై అజయ్‌కుమార్ ప్రమాదంపై కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నారు.

# మూలకాల సద్వినియోగంలో చైనాను అధిగమించాలి



తిరుపతి విద్య ఏప్రిల్ 22 ప్రభాత వార్త

అరుదైన మూలకాలను సద్వినియోగం చేసుకోవడంలో చైనాను మన దేశం అధిగమించాల్సి ఉందని హైదరాబాద్ నేషనల్ జియోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ వి బలరాం పేర్కొన్నారు. ఎస్వీయూ ఫిజిక్స్, పద్మావతి వర్సిటీ బయోటెక్నాలజీ విభాగాలు సంయుక్తంగా సైన్స్, టెక్నాలజీ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ రేర్ ఎర్త్స్ అనే అంశంపై మంగళవారం రెండవ రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ మన దేశంలో ఎన్నో అరుదైన వనరులు లభ్యమవుతున్నాయని, అరుదైన మూలకాలను వెలికి తీసే పద్ధతుల్లో మార్పు చేర్పులు అవసరమన్నారు. సాంకేతిక వినియోగం మరింతగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పర్యావరణానికి హాని లేకుండా చూడాలని తద్వారా దేశం మరింత ప్రగతిని సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. దేశంలోని అరుదైన వనరులను ఉపయోగించుకుంటే మన దేశం మరింత పురోభివృద్ధిని సాధిస్తుందని చెప్పారు. యురేనియం వంటి అరుదైన మూలకాలును వెలికి తీయడంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించడం వల్ల ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం దీనికి ప్రత్యామ్నాయంగా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి అరుదైన మూలకాలను వెలికితీయడం, కాపాడటం, దేశ ప్రగతికి ఉపయోగించుకోవడం చేయాలని సూచించారు. అరుదైన మూలకాలను సద్వినియోగం చేసుకోవడంలో పర్యావరణానికి ఎలాంటి హాని జరగకుండా చూడాలన్నారు. అనంతరం హైదరాబాద్ బిట్స్ ఫిలానీ ప్రతినిధి డాక్టర్ బీఎం రెడ్డితో పాటు దేశ, విదేశాల నుంచి శాస్త్రవేత్తలు, పరిశోధకులు, యూనివర్సిటీల ప్రొఫెసర్లు, రీసర్చ్ సెంటర్ల పరిశోధకులు, ఓరల్, పేపర్, పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. వీరిని నిర్వాహకులు, జ్ఞాపిక సర్టిఫికెట్లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రేర్ ఎర్త్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ దీపేంద్ర సింగ్, కార్యదర్శి డాక్టర్ ఎ మ్మెల్సీ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ సికె జయశంకర్, అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ బి దేవప్రసాద్ రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిప్రొఫెసర్ ఎన్.జాన్ సుష్మా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కైలాసగిరుల్లో విచ్చలవిడిగా ఆక్రమణలు

**మొద్దునిద్రలో అధికారులు.. రెవెన్యూ స్పందించదు**

శ్రీకాళహస్తి రూరల్,ఏప్రిల్ 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరునికి రాజులు 24వవేల ఎకరాల భూములు కేటాయించారు. కానీ నేడు ఎంత భూమి ఉందో ఆ ముక్కంటీశునికే ఎరుక. కైలాసగిరి పర్వత పంక్తుల్లో అభివృద్ధి పేరుతో కోట్లు రూపాయలు కుమ్మరిస్తున్నారు. గత వైకాపా పాలనలో రూ.17కోట్లు రూపాయలు వెచ్చించి సిమెంటు రోడ్డును నిర్మించారు. కొండల్లో మెగా కంపెనీ గ్రావెల్‌ను దోచుకున్నారు. వైకాపాపాలనలో పట్టించుకున్న దిక్కులేదు. పైగా ఆ పార్టీకి చెందిన వారే రాజీవ్‌నగర్, పనసకోనల వద్ద విచ్చల విడిగా ఆక్రమించుకున్నారు. అయినా ఎవ్వరూ పట్టించుకోలేదు. పట్టణానికి సమీపంలోని ఈ ప్రాంతాలను చక్కటి రోడ్డు వేయటంతో ఎక్కడలేని ధరలు వచ్చాయి. దాంతో 'దొరికినోళ్ళకు దొరికినంత శివయ్య' అన్నట్లు దోచుకున్నారు. గతంలో వేసిన 8కిలో మీటర్ల రోడ్డుకు రూ.17కోట్లు వెచ్చించినట్లు రికార్డులు చెబుతుండగా ప్రస్తుతం 7 కిలో మీటర్లకు రూ.7.7కోట్లకు అంచనాలు తయారు చేసారు. అంటే రోడ్డు నిర్మాణాల్లో కూడా ఎంత అవినీతి చోటు చేసుకుందో అర్థమౌతుంది.



వేయిలింగాలకోన వద్ద ఆక్రమణల భూమిలో పడగొట్టిన ఫెన్సింగ్

**పట్టణానికి సమీపంలో అక్రమణలు:**

శ్రీకాళహస్తి పట్టణం దక్షిణాన విస్తరిస్తుంది. ఇప్పటికే తుఫాన్ సెంటర్ పక్కన రక రకాల కాలనీలు వెలిసినాయి. ఆపార్టుమెంట్లు వెలసినాయి. చక్కటి వాతావరణంతో ఉన్న కైలాసగిరుల్లో రోడ్డు రావటంతో భూముల విలువ ఎక్కడకో వెళ్ళింది. ఈ నేపథ్యంలో వేయిలింగాల కోన సమీపంలో నందీశ్వరుని మాన్యం అని సుమారు 30 సంవత్సరాల క్రితం ఉండేది. అయితే ఇక్కడ నందీశ్వరుని వేయి లింగాల కోనలో ప్రతిష్టించారు. అప్పటి నుంచి ఈ స్థలంపై పాలకుల కన్ను పడింది. గతంలో ఇక్కడ ఆటో యూనియన్ డ్రైవర్లకు ఇంటి స్థలాలు ఇవ్వాలనే ప్రతిపాదన ఉండేది. అయితే ఈ స్థలంపై కొందరు ప్రైవేటు వ్యక్తుల కన్ను పడింది. ఎంచక్కా ప్లాట్లువేసినారు. అయితే ఈ స్థలం ఎవరిదన్నది తేలకుంది ఓ వ్యక్తి ఈ భూములను తాను కొనుగోలు చేసినట్లు చెప్పుకుంటున్నారు. కానీ దీని వెనుక ఏ రాజకీయ నాయకుని హస్తం ఉందనేది చర్చనీయాంశంగామారింది. రాజీవ్‌నగర్‌కు సంబంధించి ప్రస్తుతం ఉన్న తహశీల్దార్ యుద్ధ ప్రాతిపదికపై సర్వేలు జరిపారు. ఆక్రమ ఆక్రమ ణలుగా గుర్తించిన భూములకు సంబంధించి చర్యలు తీసుకోవటంలో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో ఎవ్వరికి అంతుపట్టడం లేదు. మరో సారి సర్వే జరపాలనటంలో అంతర్యమేమిటో ఆయనకే తెలియాలి.




## తెదేపా బలోపేతానికి సంస్థాగత ఎన్నికలు

- మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథ్



శాంతిపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బలోపేతానికై సంస్థాగత ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు విశ్వనాథనాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని 121పెద్దూరు, రాళ్లబూదుగూరు, చెంగుబళ్ల పంచాయతీల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పార్టీకి లేని కేడర్ తెదేపాకు గ్రామస్థాయినుంచి ఉందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లు కార్యకర్తల అభీష్టం మేరకే పదవుల కేటాయింపుకు ఆదేశించారన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పరిశీలకులు డా॥ వెంకటేష్, కన్నన్, నేతలు జనార్ధనరెడ్డి, ఉదయ్, గోపాల్, మణి, రమేష్, బసవరాజు, హరినాథరెడ్డి, శేఖర్, నాగరాజు, మురుగన్, మంజునాథ్ పాల్గొన్నారు.

## ఇంటినివాస ధృవపత్రాల మంజూరుకు క్షేత్రస్థాయి పరిశీలన

శాంతిపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



ఇళ్ల నివాస స్థల ధృవపత్రాల మంజూరుకోసం బుధవారం నుంచి క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరుగుతుందని ఎంపిడిఓ పిఆర్‌కుమార్, తహశీల్దార్ శివయ్య తెలిపారు. మంగళవారం మండల కార్యాలయంలో కార్యదర్శులు, విఆర్వోలు, సర్వేయర్లు, ఇఎలు, డిఎలతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో 2243మందికి పిఎంఎవై 2.0పథకంలో ఇళ్లు అవసరమని సర్వేలో ఖరారైందన్నారు. 1998మందికి సొ ంత స్థలాలు ఉన్న చేపథ్యంలో వారికి ధృవపత్రాల మంజూరుకై గ్రామాల్లో పర్యటించి స్థలాలు పరిశీలించడం జరుగుతుందన్నారు. లబ్దిదారులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలని కోరారు. ఎస్సై నరేష్ మాట్లాడుతూ గ్రామాల్లో నిరుపయోగంగా ఉన్న భవనాలు అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారే అవకాశం ఉందని అలాంటి వాటిని తమ దృష్టికి తెస్తే సిసి కెమెరాలు ఏర్పాటుచేస్తామని చెప్పారు

## తెదేపా పంచాయతీ కమిటీల నియామకం

వి.కోట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే అమర నాథరెడ్డి ఆదేశాలతో మండలంలోని గ్రామ పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలను మాజీ ఎఎంసి ఛైర్మన్ రామచంద్రనాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు రంగనాథ్‌ల అధ్వర్యంలో ఎన్నుకున్నారు. అన ంతరం కొత్త కమిటీలు ప్రమాణసీ ్వకారం చేశారు. కార్యక్రమంలో నేతలు రాంబాబు, ఈశ్వర్, ధీరజ్, శబరీష్, జనార్ధనరెడ్డి, రాము, గౌస్‌పీర్, విశ్వనాథ్ గౌడు, సుబ్రమణ్యంశెట్టి, సోమశేఖర్, విశ్వనాథరెడ్డి, హరినాథరెడ్డి, రామూర్తి ఆచారి, సతీష్‌నాయుడు, నాసిర్, చిట్టిబాబు, దాసు పాల్గొన్నారు.

## యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో మెరిసిన పలమనేరు శ్రీకాంత్

పలమనేరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో పలమనేరుకు చెందిన రంపం శ్రీకాంత్ ఓ మెరుపు మెరిశాడు. 2024 యుపిఎస్‌సి సివిలల్ సర్వీసెస్ పరీక్షా ఫలితాల్లో రంపం శ్రీకాంత్ ఆల్ ఇండియా ర్యాంకు 904 సాధించాడు. రంపం శ్రీకాంత్ పాఠశాల విద్య పలమనేరులో అభ్యసించగా, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ సిబిఐటి హైదరాబాదు, ఎంబిఎ-ఐఐఎం బెంగళూరులో పూర్తి చేశారు. ఆపై రంపం శ్రీకాంత్ ప్రముఖ సంస్థలైన గూగుల్, ఆమెజాన్‌లో డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ పట్టుదల, క్రమశిక్షణతో ఎలాంటి శిక్షణ లేకుండానే స్వంత ప్రణాళికతో నిర్విరామంగా కృషి చేసి 2024 యుపిఎస్‌సి సివిల్ సర్వీసెస్‌లో ఉన్నతమైన ర్యాంకు సాధించారు. సివిల్ సర్వీసెస్‌లో ఉత్తమ ర్యాంకు సాధించినందుకు తల్లిదండ్రులు రేణుక, నాగరాజులు రంపం శ్రీకాంత్‌ను అభినందించారు. అలాగే అత్తమామలు జ్యోత్స్న, చంద్రబాబులు అభినందించగా రంపం శ్రీకాంత్ తన విజయానికి వెన్నంటి నిలిచిన తన భార్య శ్రావ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు

బంగారుపాళ్యం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం పౌష్టికాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు పౌష్టికాహార వారోత్సవాలు చేపట్టినట్లు సిడిపిఓ వాణిశ్రీ దేవి చెప్పారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు చేపట్టి అంగన్‌వాడి పరిధిలోని గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించడం జరిగిందన్నారు. చివరగా ప్రాజెక్టు పరిధిలో పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించి గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమరావతమ్మ, ఇన్‌ఛార్జీ ఎంపిడిఓ శ్రీధర్, సూపర్‌వైజర్లు రెడ్డికుమారి, జయశ్రీ, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ వైస్ ఎంపిపి ధనంజయనాయుడు మృతి

ఐరాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఐరాల మాజీ వైస్ ఎంపిపి ధనంజయనాయుడు మంగళవారం మృతి చెందారు. పాటూరు నుండి స్వగ్రామం అయిన నాంపల్లికి మోటర్ సైకిల్‌పై వస్తుండగా పొలకల వద్ద ట్రాక్టర్ ట్రాలీకి తన టూవీలర్ తగిలి ట్రాక్టర్ ట్రాలీ వెనుక చక్రాల కింద పడిపోయాడు. దీంతో ట్రాలీ చక్రాలు తలపై ఎక్కడంతోఆయనఅక్కడికక్కడేమృతి చెందాడు. ఈ మేరకు ఐరాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా పరిష్కార సమస్యలే తన ధ్యేయం అంటున్న తాసిల్దార్



పూతలపట్టు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త మండలంలో పి కొత్తకోట ఓవర్ బ్రిడ్జి సమీపన సిక్స్ వే సంబంధించి డ్రైనేజ్ కాలువ కొరకు రైతు సొంత భూమి ఉంటే రైతును పిలిపించి డ్రైనేజీ కాలువ గురించి మాట్లాడి పరిశీలించారు. తర్వాత రైతులకు న్యాయం చేస్తానన్నాడు అదేవిధంగా నిత్యం పూతలపట్టు తాసిల్దార్ కార్యాలయానికి ప్రజలు వందల సంఖ్యలో క్యూ కడుతున్న అలసతత్వం వహించక పూతలపట్టు మండలంలోని ప్రతి సచివాలయం నుంచి వీఆర్వోలు ను మండల తాసిల్దార్ కేంద్రానికి మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు తన కార్యాలయానికి రావాలని ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి విఆర్వోలు ఇక్కడే ఉండాలని ఏ రైతుకు సమస్య వచ్చినా క్షేత్రస్థాయిలో తానే స్వయంగా వెళ్లి పరిష్కరించే దిశగా తాసిల్దార్ వెళ్లడం మండలంలోని ప్రజలను ఆశ్చర్యాన్ని గురి చేస్తున్నది. తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఏ ఒక రైతును కూడా గంటల తరబడి బయట కూర్చొని పెట్టి కాలయాపన చేయకుండా వచ్చిన ప్రతి ఒక రైతుని తన దగ్గరకు తీసుకొని తన సమస్యని స్వయంగాతానే తాసిల్దార్ వారు విని ఎంత సమయమైనా ఆ రైతుకి కేటాయించి పూర్తిస్థాయిలో సమాచారాన్ని సేకరించుకుని పరిష్కార దిశగా ముందుకు వెళుతున్న తాసిల్దార్ సేవలు మండలంలోని ప్రజలు రైతులు అద్భుతం అని ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాధ్యాయురాలికి సన్మానం.

పెద్దపంజాణి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



మండలంలోని అప్పినపల్లి జెడ్పీహైస్కూల్‌లో డిప్యూటేషన్‌పై పనిచేసిన భాను తన స్వంత పాఠశాలకు వెలుతుండటంతో ఆమెను హెచ్‌ఎం నందకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. తక్కువకాలంలో డిప్యూటేషన్‌పై ఇక్కడ పనిచేసిన విద్యార్థులకు ఉత్తమబోధన అందించారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంటేశ్వర్ రెడ్డి, గోపి, ఉదయ్‌కుమార్, లక్ష్మీప్రసన్న, శంకర్, శ్రీదేవి, ప్రసాద్, హరికృష్ణ, సోమశేఖర్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాల దిశగా సాగాలి

పెద్దపంజాణి ఏప్రిల్ 22 ప్రభాతవార్త



విద్యార్థులు బాగాచదువుకుని ఉన్నత లక్ష్యాలదిశగా ముందుకు సాగాలని నాగిరెడ్డిపల్లి హెచ్‌ఎం బాబూరెడ్డి సూచించారు. మంగళవారం నాగిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాల వార్శికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బాబూరెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని జ్ఞానాన్ని సంపాదించడమే విద్యార్థుల అంతిమలక్ష్యంగా ఉండాలని సూచించారు. విదార్థులు సాంస్కృతి సంప్రదాయాలను గౌరవించడంతోపాటు తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగునంగా జీవితంలో స్థిపడాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలునిర్వహించి బహుమతులను అందించారు. గతంలో పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. వార్శికోత్స వం సందర్భంగా విద్యార్థులుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, మాధవన్, అంజప్ప, గంగాధరం, రాజేష్, బాబు, అజయ్, పాఠశాల యాజమాన్యం కమిటీ చైర్మన్ మేఘన, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామకుప్పం మండల వైకాపా నూతన కార్యవర్గం

కుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



రామకుప్పం మండల వైకాపా నూతన అధ్యక్షుడిగా వెంకట్రామిరెడ్డి అలియాస్ బాబురెడ్డిని ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షుడిగా పెనువేలు సింహా, రవినాయక్, మండల కార్యదర్శులుగా రాజగోపాల్, నాగరాజు, మంజునాథ్, శ్రీధర్‌రెడ్డి, కామ రాజ నాయక్, శివశంకర్‌తో పాటు పదిహేను మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. వీరిని బుధవారం ఎమ్మెల్సీ, కుప్పం వైకాపా ఇన్‌చార్జ్ భరత్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటిసి నితిన్‌రెడ్డి, నేతలు సుబ్రమణ్యం, చంద్రారెడ్డి, సుగుణప్ప, రవినాయక్, భాస్కర్‌నాయక్, ఎంపిటిసి వెంకటేష్, సర్పంచులు రాజా, ఆనంద్ పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో 28నుంచి వేసవి శిక్షణ శిబిరం

కుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కుప్పం గ్రంథాలయంలో ఈనెల 28వతేది నుంచి జూన్ 6వతేది వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిణి సత్యవాణి తెలిపారు. ఈ శిబిరంకు హాజరు కావాలనుకునే ఆసక్తిగల పిల్లలు, విద్యార్థులు తమ పేర్లను గ్రంథాలయఅధికారి వద్ద నమోదు చేసుకోవాలన్నారు. . ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కుప్పం డిగ్రీ కాలేజ్‌లో ప్రాంగణ ఎంపికలు

కుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



స్థానిక కుప్పం డిగ్రీ కాలేజ్‌లో బెంగళూరుకు చెందిన ఆర్‌డిజి టెక్ సంస్థ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. బికామ్, బిబిఎ, బిఎస్సీ విభాగాలకు చెందిన పలువురు విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో పాల్గొన్నారు. గ్రూప్ డిస్కషన్, వ్యక్తిత్వ పరీక్ష, హెచ్‌ఆర్ విభాగంలో విద్యార్థులను ఎంపిక చేయగా ఎనిమిది మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సుధారాణి, పిఓ పార్తీబన్, సంస్థ ప్రతినిధి బాబా ఫకృద్దీన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్, వైస్ ఛైర్మన్ సాగర్ రాజ్, అధ్యాపకులు అభినందించారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కుప్పంరూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



పిల్లలకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుం దని సిడిపిఓ చంద్రకళ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొటాలూరు, కుప్పం మున్సిపల్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాల ప్రాముఖ్యత, జీవితంలో తొలి వెయ్యి రోజుల జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కృష్ణవేణి, దిల్షాద్ బేగం, అనసూయ, జయంతి, లక్ష్మి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ఎం పరామర్శ

కుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



గుడుపల్లె మండల మాజీ టిడిపి అధ్యక్షుడు హేమా ంబర గౌడు తల్లి మునిరత్నమ్మ, శాంతిపురం మండలం టిడిపి నేత సింగిరి శ్రీనివాసులు తల్లి చిన్నక్క అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం ఆయా గ్రామాలకు చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్య ం చెప్పారు. మృతదేహాలకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర నేతలు గోపీనాథ్, డా॥ వెంకటేష్, మాజీ ఎఎంసి ఛైర్మన్ సత్యేం ద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పోషకాహారంపై అవగాహన అవసరం

వెదురుకుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



పోషకాహార పదార్ధాల పై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శకుంతల సూచించారు. మండలంలోని పచ్చికాపల్లం సెక్టర్ పరిధిలో మంళవారం పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా తక్కువ ధరలకు లభించే పోషకాహార పదార్ధలు తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార లోపం వలన వ్యాధులు వ్యాప్తి చెందుతాయని ప్రజలు గుర్తించాలన్నారు. ముఖ్యంగా గర్భవంతులు తగిన పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోకపోవడం వలన పుట్టే బిడ్డలు పోషకాల లోపంతో పుట్టుతారని వివరించారు. బాలింతలు, గర్భవతులు, రెండు సంవత్సరాల లోపు పిల్లలు తీసుకోవలస్సిన వెయ్యి రోజుల సంరక్షణ గురించి తెలియజేశారు. అలాగే తక్కువ ధరలకు లభించే ఆకు కూరలు, కూరగాయాలు, చిరుధాన్యాలు ఎక్కువగా ఉపయోగించి సరైన పోషణగల ఆహారం తీసుకోవలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెరుమాళ్ళపల్లెలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

వెదురుకుప్పం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

మండలంలోని పెరుమాళ్ళపల్లె సచివాలయంలో బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు రాష్ట్ర విఫ్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వియం.థామస్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేధిక కార్యక్రమం జరుగుతుందని క్లష్టర్ ఇన్‌చార్జ్ మోహన్ మురళి తెలిపారు. ఎమ్మెల్యే ముందుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సభ్యులు బోడి రెడ్డి హనుమంత రెడ్డి తండ్రి కర్మక్రియలు కార్యక్రమంలో పాల్గొని అనంతరం సచివాలయంలో ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. సమస్యలు ఉన్న వారు వినతి పత్రాలు సమర్పించి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావలని చెప్పారు. కార్యక్రమంకు కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## రక్తహీనత రహిత సమాజమే ప్రథమ లక్ష్యం:

సిడిపిఓ మల్లీశ్వరి



కల్లూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

రక్తహీనత రహిత సమాజమే ప్రథమ లక్ష్యమని సిడిపిఓ మల్లీశ్వరి అన్నారు. పులిచెర్ల ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం సిడిపిఓ మల్లీశ్వరి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారిణి షమామ రహమాన్ రక్తహీనత నివారణ కోసం తీసుకోవలసిన పోషకాహారం, సంపూర్ణ ఆరోగ్య కోసం బాలింతలు గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సమగ్రంగా వివరించారు. అనంతరం పోషకాహారం గురించి దృశ్య రూపం రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్ బాబు, సూపర్వైజర్లు. విజయలక్ష్మి, రమాదేవి, శిరీష, చైల్డ్ హెల్ప్ లైన్, సహాయకులు, నాగమణి, ఉషా, ఉమాదేవి, అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామస్తుల సహకారంతో పరిసరాల పరిశుభ్రత సాధ్యం

కల్లూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త



గ్రామస్తుల సహకారంతోనే పరిసరాల పరిశుభ్రత సాధ్యమవుతుందని ఎంపీడీవో రాజశేఖర్ బాబు అన్నారు. పులిచెర్ల మండలం గడ్డం వారి పల్లి, నన్నూరి వారి పల్లి, మంగళంపేట పంచాయతీ పరిధిలో మంగళవారం పారిశుధ్య పనులు చేపట్టారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామస్తులు గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా పేడ దిబ్బలు వేయరాదని, అలా వేస్తే అంటువ్యాధులకు ఆస్కారం ఉంటుందని అన్నారు. అనంతరం రోడ్డుకు ఇరువైపులా ఉన్న పేడ దిబ్బలను తొలగించారు. పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మధు, వాసుదేవ రెడ్డి, కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, నాగరాజు, శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ తరగతికి 27న రాత పరీక్ష

సదుం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

మహాత్మ జ్యోతి పూలే గురుకుల బాలుర పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 27న రాత పరీక్ష ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ ఆదివారం ఉదయం 9 గంటలకు సదుం గురుకుల పాఠశాలకు చేరుకొని రాత పరీక్షకు హాజరు కావాలని ఆయన మంగళవారం కోరారు.

## బసవరాజుకండ్రిగలో బోరుమోటార్ ఏర్పాటు

"వార్త ప్రభావం"

పెద్దపంజాణి ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

మండలంలోని బసవరాజుకండ్రిగ గ్రామంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నూతన బోరుమోటారు పంపుసెట్టు ఏర్పాటు చేశారు. గ్రామంలో పాత మోటారు స్థానంలో కొత్తమోటారు బిగించినట్లు ఓ వ్యక్తి బిల్లులు చేసుకున్న వ్యవహారంపై సోమవారం పలమనేరులో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాగంగా జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్‌కు మాజీఎంపీపీ మురళీకృష్ణ ఫిర్యాదు చేసినవిషయం విదితమే ఈ విషయంగా వార్త పత్రికలో కథనం వెలువడిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు ఆర్‌డబ్ల్యూఎస్ హేమలత గ్రామంలో నూతన బోరు మోటారు పంపుసెట్టును ఏర్పాటు చేయించారు. ఈ విషయాన్ని వెలుగులో తెచ్చిన వార్తకు గ్రామస్తులు లభినందించారు.

## కనపర్తిలో శీతలాంబ విగ్రహ ప్రతిష్ఠ

తొట్టంబేడు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

శ్రీకాళహస్తికి సమీపంలోని 10కిలో మీటర్ల దూరంలోని తొట్టంబేడు మండలం పెద్దకనపర్తి గ్రామంలో గ్రామ దేవత శీతలాం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆయనకు కమిటి సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఆయన సమక్షంలో గ్రామ ఎపెద్దలు కమిటి సభ్యులు, గ్రామస్థులు స్థానిక ఆచారం మేరకు పోలేరమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట గావించారు. అలాగే పోతురాజు విగ్రహాన్ని కూడా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమాల్లో అంజూరు రాజశేఖర్, అంజూరు రఘురామయ్య, అంజూరు వసంతయ్య, అంజూరు కృష్ణ, కనపర్తి పాపయ్య, కనపర్తి చలపతి, మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్‌కుమార్, మైనం పాటి దయాకర్, ప్రసాద్, అంకయ్య, గంగయ్యయాదవ్, అంజూరు మణి, అంజూరు వెంకటేష్, కనపర్తి పద్మనాభం, కనపర్తి పురుషోత్తం రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి ప్రజాసేవ సంకల్పంతో

బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:



రాష్ట్ర అభివృద్ధి ప్రజాసేవ సంకల్పంతో పాలన సాగించే ఏకైక సేవకుడు సీఎం చంద్రబాబునాయుడు మాత్రమేనని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు. మంగళవారం మండలంలోని కారణి పంచాయతీలో ఎన్ఆర్‌జీఎస్ నిధులతో 35 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణ పనులు సర్పంచ్ కుమారుడు కార్తీక్ నాయుడు ఆధ్వర్యంలో సీసీ రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగింది. ఎమ్మెల్యే రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పాలంకరణతో మహిళలు స్వాగతం పలుకుతూ ఘనంగా పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. ముందుగా స్థానిక వెంకటేశ్వర స్వామి గుడిలో పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో ప్రజలు కోసం పని చేసే సీఎం ఎవరైనా ఉన్నారంటే చంద్రబాబునాయుడు మాత్రమే తెలిపారు. మయూరి షుగర్ ఫ్యాక్టరీ బకాయిల్లో నష్టపోయిన రైతులకు చెల్లించాలని స్థానిక రైతు శ్రీనివాసులు ఎమ్మెల్యేకు వినిపించగా, ఇప్పటికే కొందరు రైతులకు బకాయిలు చెల్లించడం జరిగిందని, మిగిలిన బకాయిలు కూడా చెల్లించేందుకు అధికారులకు తెలియజేసి చెల్లించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కారణి సర్పంచ్ కార్తీక్ నాయుడు, తెలుగు యువత నాయకులు సముద్రాల రవినాయుడు, మునిచంద్ర నాయుడు, కన్నయ్య నాయుడు, వీర రాఘవులు, మునియ నాయుడు, బట్ట రమేష్, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎంఈవోలు రవీంద్ర నాథ్, ముని సుబ్రహ్మణ్యం, వైద్యాధికారి విద్యాసాగర్, పలు శాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలల్లో భవిష్యత్తు

బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తుందని ప్రైవేటు పాఠశాలలో విద్య అభ్యసన భారమని కల్లివెట్టు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో నేటితో ముగుస్తున్న నేపథ్యంలో పై తరగతుల్లో పిల్లలను చేర్చుకోవడానికి మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళిలు కలసి పాఠశాల పరిధిలో గల తలారి వెట్టు, కురింజలం గ్రామాల్లో ఇంటింటి పర్యటించి ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతిపూర్తి చేసిన విద్యార్థులను 6వ తరగతిలో చేరేలా పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.

## వైసీపీ మండల అనుబంధ కమిటీ వివరాలు

విజయపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

వైసీపీ మండల అనుబంధ కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి.. మండల యూత్ వింగ్ అధ్యక్షుడిగా పి.గౌతం, మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఆర్.శాంతి, రైతు విభాగం అధ్యక్షుడిగా ఎం.శ్రీరాములురెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడిగా పి.పాండియన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వై.శంకర్, మైనారిటీసెల్ అధ్యక్షుడిగా మస్తాన్, క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడిగా జి.బాబు, విద్యార్థి వింగ్‌గా చినాని, పంచాయతీరాజ్ వింగ్‌గా నాగార్జున, ఆర్టీఐ వింగా వై.కన్నన్‌ఏసు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా సి.బీరేంద్రవర్మ, వాణిజ్య విభాగ ఎం.భాస్కర్ రాజు, వలంటీర్ల వింగ్ కె.కార్తీక్, వైఎస్ఆర్ టీయూసీగా ఏ.దేవరాజులు, టీచర్ వింగ్‌గా వి.సుబ్రహ్మణ్యంరెడ్డి, అంగన్‌వాడీ వింగ్ కె.సుజాత, లీగల్‌సెల్ వి.కృష్ణారెడ్డి, కల్చరల్ వింగ్ ఎస్.వెంకటేశులు, సోషల్‌మీడియా వింగ్ ఎం.హరీష్‌కుమార్, ఐటీవీ ఏ.చరణ్, దివ్యాంగుల విభాగం టి.షణ్ముగం, ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ వింగ్ సుబ్రహ్మణ్యం, బూత్ కమిటీవింగ్ సి.ప్రసన్న, పబ్లిసిటీ వింగ్ సి.శ్రీహరి తదితరులు నియామకమయ్యారు.

## మా భూములు మాకు ఇప్పించండి

రేణిగుంట ఏప్రిల్ 22 ప్రభాతవార్త




దళితులమైన మా భూములను తిరుపతికి చెందిన శ్రీకాంత్ చేజిక్కించుకున్నాడని రేణిగుంట వికృతమాల హరిజనవాడకు చెందిన ఓ దళిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు. రేణిగుంట మండల శివారు ఏర్పేడు మండలం వికృత మాల సర్వే నంబర్ 344 /42 లో 1.5 సెంట్ల ప్రభుత్వ భూమిని దళిత కుటుంబాలకు చెందిన తమకు ప్రభుత్వం అప్పగించిందన్నారు. సదరు భూమిని తిరుపతికి చెందిన శ్రీకాంత్ మాయ మాటలు చెప్పి అక్రమ పద్ధతిలో చేజిక్కించుకున్నారని ఓ దళిత కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వ అధికారులు కలుగజేసుకొని భూమిని అప్పగించాలని బాపన సుబ్రహ్మణ్యం, కాటయ్య వేడుకొన్నారు. ఇదే క్రమంలో సదరు భూమిలో నిర్వహిస్తున్న చేపల ట్యాంకు కాపలాధారుగా పనిచేస్తున్న ఎస్టి కులానికి చెందిన మరో వ్యక్తికి 50వేల రూపాయలు జీతం ఎగవేశాడని బాధపడ్డారు. అధికారులు న్యాయం చేయాలని విలేకరుల సమక్షంలో వాపోయారు. పార్ట్నర్ గా ఉన్న తనను కూడా మోసం చేశారంటూ మునిశేఖర్ ఆరోపించాడు.

## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీరుణాలు

**తొట్టంబేడు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు అందించాలని నిర్ణయించిందని ఎంపిడిఓ సురేంద్రనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా తొట్టంబేడు మండలంకు 36యూనిట్లు మంజూరయ్యాయని అర్హులైన ఎస్సీ అభ్యర్థులు స్వయం ఉపాధిపై రుణాలు పొందేందుకు మే నెల 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లబ్దిదారుడు ఎస్సీ వర్గానికి చెందిన వారై ఉండఆలని వయోపరిమితి 21 నుంచి 50 సంవత్సరాలు, దారిద్ర్యరేఖకు దిగువ వర్గంలో ఉండాలని, లబ్దిదారుడు స్వయం ఉపాధి పథకాల రవాణా రంగానికి చెందిన డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండడంతో పాటు, డి.ఫార్మసి, ఎం.ఫార్మసి ఫర్ జనరిక్ ఫార్మసీస్ కలిగి పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## యుక్తవస్సులో బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**శ్రీకాళహస్తిరూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త** యుక్త వయస్సులోని బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్‌బాబు అన్నారు. మంగళవారం రాచగున్నేరి గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సిడిపిఓ శాంతిదుర్గ అధ్యక్షత వహించగా డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శోభన్‌బాబు హజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో ఉనన చిన్నారుల ఎత్తు, బరువు ఎప్పటికప్పుడు అండన్‌వాడీ టీచర్లు పరిశీలించాలని అదేవిధంగా బాలింతలు, గర్భవతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. సిడిపిఓ శాంతిదుర్గ మాట్లాడుతూ చిన్నారుల మొదటి వెయ్యి రోజులు యొక్క ప్రాముఖ్యత, వెయ్యి రోజుల్లో మెదడులోని న్యూరాన్ల అభివృద్ధిజరుగుతుందని కాబట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పోషణ ట్రాకర్ యాప్ లో లబ్దిదారులు లాగిన్ అవ్వాలని, ఐసిడిఎస్ సేవలు పొందాలని కమ్యూనిటీ టెస్ట్‌మేనేజ్‌మెంట్ ఆఫ్ ఆక్యూట్‌మై న్యూట్రిషినయన్ గుంచి వివంచారు. కార్యక్రమంలో సర్పంచ్ భార్గవి, హెచ్‌ఎం కవిత, ఎపిఓం నరసింహులు, పంచాయతీ కార్యదర్శి గోవింద్, సూపర్‌వైజర్ మంజుల, సుమతి, వెల్ఫేర్ అసిస్టెంట్ సురేష్, అంగన్‌వాడీ కార్యకర్త వనజ, కె.గాయత్రి సంఘమిత్ర, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణీస్త్రీలు బాలింతలు హజరయ్యారు.

## పెనగడంలో పోషణ పక్కాడ

**శ్రీకాళహస్తిరూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త** ఏర్పేడు మండలంలోని పెనగడం అంగన్‌వాడి పరిధిలోల మంగళవారం 'పోషణ పక్కాడ' కార్యక్రమాలను నిర్వహించారు. రావిళ్ళవారి కండ్రిగ సచివాలయ పరిధిలోని పెనగడం, చెన్నం పల్లి గ్రామాలకు చెందిన అంగన్‌వాడిలు కలసి నిర్వహించారు. ప్రగతి మండల కోఆర్డినేటర్ సుభాష్ చంద్రయ్య మాట్లాడుతూ అంగన్ వాడిలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అంగన్‌వాడికి వచ్చే పిల్లలు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం పాలు, గుడ్లు తీసుకోవాలన్నారు.

# గూడూరు డివిజన్

## విద్యార్థులకు హాస్టల్స్‌లో అన్ని వస్తువులు



బాలాయపల్లి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : వెంగమాంబాపురం ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వార్డెన్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు సహకారంతో హాస్టల్లో విద్యార్థులను విరివిగా చేర్పించాలని కోరారు. ఈ సమావేశంలో వార్డెన్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్స్‌లో కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన భోజనం అందిస్తోందన్నారు. తన సొంత నిధులతో డిజిటల్ సిస్టం ఏర్పాటు చేసి డిజిటల్ బోధన అందిస్తానని తెలిపారు. క్యారమ్స్, చెస్, వాలీబాల్ ఇంకా పలుకు క్రీడా వసతులు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాడార్ ఇంజినీరింగ్‌పై శిక్షణ తరగతులు



కోట,ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండలం విద్యాగనర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్‌టిలో మంగళవారం ఇసిఈ విభాగంలో ఆద్వర్యంలో అడ్వాన్స్‌డ్ డ్రైవ్ అసిస్టెంట్ సిస్టిమ్ ఎ ప్రాక్టికల్ వర్క్‌షాపు ఆన్ రాడార్ ఎస్‌పిటిజి.ఏ బేస్డ్‌పై శిక్షణా తరగతులు జరిగాయి. ముందుగా ఈ కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ డాక్టర్. వి.విజయకుమార్‌రెడ్డి, అతిథి ఎన్‌ఐటి. ప్రొఫెసెర్ డా.పి.శ్రీహరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథిగా శ్రీహరి మాట్లాడుతూ డ్రైవర్‌లెస్ వెహికల్స్ నియంత్రణ చేయ విధానాన్ని ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు. రాడార్ ఇంజినీరింగ్ వాటి అనువర్తనాల పనిచేయ విధానాన్ని వివరించారు.అనంతరం డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ ఇలాంటి ప్రయోగాత్మక శిక్షణ తరగతులు వల్ల భవిష్యత్తుల్లో కోర్ జాబ్స్‌కు ఏంతో ఉపయోగపడుతాయన్నారు. డ్రైవర్లు లేని వాహనాలు ఇప్పటికే అనేక దేశాల్లో నడుస్తున్నాయన్నారు. ఇసిఈ విభాగాపతి డాక్టర్. జి.హరినాద్‌రెడ్డి మాట్లాడుతూ రాడార్ ఇంజినీరింగ్‌లో వినియోగించే వివిధ సెన్సార్ వాటి ధర్మా అనువర్తునాలు మానవాళికి ఏ విధంగా ఉపయోగాపడుతాయనని వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రామకృష్ణ ప్రసాద్ లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో పోషణ పక్వాడ కార్యక్రమం



గూడూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండల పరిధిలోని విందూరు గిరిజన కాలనీ లోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.డి.పి.వో మెహబూబీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకుకూరలు కాయగూరలు తృణధాన్యాలు అవి తినడం వల్ల కలిగే లాభాలను, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, గురించి వివరించింది. అంతేకాకుండా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, ఎక్కువగా ఎక్కువగా నీళ్ల తాగిస్తూ ఉండాలని, మన శరీరంలో నీటి సాంద్రత తగ్గకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హైమావతి, జడ్పీహెచ్ స్కూల్ టీచర్స్ ప్రవీణ్ సురేష్, అంగన్వాడి టీచర్ కోటేశ్వరి, స్వర్ణ లత, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పౌష్టికార ఆహారం అవసరం



వెంకటగిరి, ఏప్రిల్ 22 : ప్రభాతవార్త చిన్నారులు గర్భవతులకు పౌష్టికార ఆహారం ఎంతగానో అవసరమని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త విజయశ్రీ తెలిపారు. కుమ్మరి గుంట అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ పథకంపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈనెల 8వ తేదీ నుంచి ప్రారంభమైన పోషణ్ పక్వాడ కార్యక్రమం ఈరోజుతో ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికరమైన ఆహారం చిన్నారులు గర్భవతులు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భవతులు, చిన్నారులకు పౌష్టికరమైన ఆహారం ఇస్తున్నట్లు సిడిపిఓ శంషాబాద్ తెలిపారు. చేతిలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

**- ఉప విద్యాశాఖాధికారి సనత్ కుమార్**



చిల్లకూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని గూడూరు ఉప విద్యాశాఖాధికారి సనత్ కుమార్ కోరారు. మంగళవారం నాడు మండల పరిధిలోని పాలిచెర్లవారి పాళెం ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్షికోత్సవాలు వలన విద్యార్థులలో దాగిన కళలను వెలికి తీయవచ్చునున్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి అనేక రకాల చర్యలు తీసుకొంటు నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే పేద వర్గాలకు నాణ్యమైన విద్యను అందించగలమన్నారు.మండల విద్యాశాఖ అధికారి రవూఫ్ మాట్లాడుతూ వార్షికోత్సవాలు నిర్వహణతో విద్యార్థులలో చెరగని ముద్ర ఉంటుందన్నారు. ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ వార్షికోత్సవం యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్ర, మంజు శ్రీ, మాధవయ్య, సంధ్యారాణి, శ్రీనివాసులు, లీల, కామేశ్వరి, ఆదిలక్ష్మి, నాగభూషణమ్మ, సుగుణ, సురేంద్ర, కుమార్, మస్తాన్, ఎస్ఎంసి ఛైర్మన్ షకీలా, రామచంద్రారెడ్డి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ



గూడూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : దేశ వ్యాప్తంగా నిర్వహించిన ఐఎన్‌టి ఎస్‌ఓ సెకండ్ లెవెల్ ఒలంపియాడ్ ఎగ్జామ్‌లో శ్రీచైతన్య గూడూరు బ్రాంచ్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. శ్రీచైతన్య బ్రాంచ్ నుంచే అత్యధిక సంఖ్యలో 247 మంది విద్యార్థులు ఈ ఒలంపియాడ్ ఎగ్జామ్‌లో ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కోటా శ్రీనివాసులు వెల్లడించారు. ఆరవ తరగతి చదువుతున్నటువంటి శ్రేష్టరెడ్డి అనే విద్యార్థి ప్రథమ బహుమతి లాప్‌టాప్ సాధించగా, మూడవ తరగతి చదువుతున్నటువంటి తుథిశ్రీ అను విద్యార్థి, ఏడవ తరగతి చదువుతున్నటువంటి నందకిషోర్‌రెడ్డి అనే విద్యార్థులు ద్వితీయ బహుమతికి గాను ట్యాబ్ సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పాఠశాల ఏజీఎం ఎన్. శ్రీకాంత్ విచ్చేశారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపల్ కోటా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా విద్యార్థులు ఒలంపియాడ్ పరీక్షలలో అత్యున్నత ప్రతిభను కనబరిచారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్లు శ్రీహరిబాబు, హరి బ్రహ్మ యాదవ్, గాంధీ, ఒలంపియాడ్ ఇంచార్జిలు మల్లిసింగ్, సాయి చందన, ప్రైమరీ ఇంచార్జి చందన, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ కిరణ్మయి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో దారిత్రీ దినోత్సవం



గూడూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో దారిత్రీ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సీనియర్ రొటేరెన్స్ కంటి రామ్మోహనరావు, ఎల్లసిరి గోపాలరెడ్డిలు క్రీడా పోటీల్లో రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి, ప్రోత్సాహ నగదు బహుమతులతో పాటు వారి తల్లిదండ్రులకు అహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులను ప్రోత్సహించిన పాఠశాల హెచ్ఎంను,పీడీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరచాలని, మేము కూడా ఈ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి, ఈ స్థాయిలోకి వచ్చి పేద విద్యార్థులకు సాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందని, క్రీడాకారులకు ఆర్థిక సాయం అందించి వారిని ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ సనత్ కుమార్, బాలుర బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాధవి లక్ష్మి, భారతి, పిడి విజయలక్ష్మి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులపై పోలీసుల దాడులు!

నాయుడుపేట ఏప్రిల్ 22 ప్రభాతవార్త ; దొరవారిసత్రం మండలంలోని పలుగ్రామాల్లో ఉన్న బెల్టు షాపులపై ఎస్సై అజయ్‌కుమార్ తనసిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు,మండలంలోని కొత్తపల్లి, ఆనేపూడి, పూలతోట గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని సమాచ్చారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో సుమారు 15 మద్యం బాటిళ్ళు, ఇద్దరు బెల్టుషాపు నిర్వహకులను అదుపులోనికి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.

## ఐఎన్‌టిఎస్‌ఓలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



వెంకటగిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ఇటీవల జరిగిన జాతీయస్థాయి ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఒలంపియాడ్ పోటీ పరీక్ష ఫలితాల్లో వెంకటగిరిలో ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఒక లెనోవో లాప్టాప్ మరో లెనోవో ట్యాబ్లను కైవాసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం నర్రా శ్రీకాంత్ సూచనలతో ప్రిన్సిపల్ ఆలూరు రాజేంద్రప్రసాద్ పట్టణ శ్రీ చైతన్య ఏసి క్యాపస్ నందు ఆ విద్యార్థులకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబిన్స్పెక్టర్ జి.సుబ్బారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ జానా పరంధామయ్య, శ్రీదేవి, కోఆర్డినేటర్ సుధా నాయర్, ఏవో రమణ, డీన్ చంద్రశేఖర్,ప్రైమరీ ఇంచార్జ్ దివ్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలక్ష్మి, ఐఎన్‌టిఎస్‌ఓ ఇన్చార్జులు సౌజన్య, సుమజ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌బిఐఎన్ విద్యార్థులకు సత్కారం



వెంకటగిరి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : పట్టణంలోని ఎస్‌బిఐఎన్ జూనియర్ కళాశాలలో ఇంటర్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. సామాన్య కుటుంబంలో జన్మించి అత్యధిక మార్కులు సంధ్య సాధించారు. సంధ్య వెయ్యి మార్కులకు గాను 990 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారు. కె.రతిక 985, కె.వాసంతి 982, బి.దివ్యశ్రీ 980 మార్కులు ఇంటర్మీడియట్ సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ బడిమల శేఖర్ బాబు సన్మానించారు. అందరి సహకారంతో అత్యధిక మార్కులు సాధించినట్లు విద్యార్థులను తెలిపారు.

## క్రిస్ సీటి పనులును పరిశీలించిన జెసి



కోట,ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండలం కొత్తపట్నం పంచాయతీ లోని జరుగుతున్న పనులను మంగళవారం జాయింట్ కలెక్టర్ శుభం బనల్స్ పరిశీలించారు. పనులును వేగవతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. పంట వేసిన రైతులకు అర్హులం దరికి పరిహారం ఇస్తామన్నారు. ఆ మేరకు పనులు చేసేందుకు రైతులు సహకరించాలని కోరారు. ఆయన వెంట మండల తహశీల్దార్. కె.జయజయరావు, మండల సర్వేయర్ గోపిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉపాధిహామి పీల్డ్ అసిస్టింటుపై ఎపిఓ దాడి!



నాయుడుపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార _: ఉపాధిహామి పీల్డ్ అసిస్టింటుపై ఎపిఓ దయానంద్ దాడి చేసి తలపై తీవ్రంగా గాయపరిచాడని బాధితుడు పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. పెళ్ళకూరు మండలంలోని పునబాక పీల్డ్ అసిస్టింటు చంద్రశేఖర్ మష్టర్‌లో సంతకాలు పెట్టాలని ఎపిఓ దయానందన్‌ను కోరగా, ఆయన సంతకాలు పెట్టనని మొరాయించడంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకొంది. ఎపిఓ దయాన ంద్ నన్నే మష్టరులో సంతకాలు పెట్టమని బెదిరిస్తావా అంటూ, కోపంతో స్టీల్‌క్యారేజి బ్యాగ్‌తో, పీల్డ్ అసిస్టింటు తలపై కొట్టి తీవ్రంగా గాయపరిచాడు. పక్కనే ఉన్న ఉపాధిహామి సిబ్బంది గుర్తించి గాయపడిన చంద్రశేఖర్‌ను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.పెళ్ళకూరు ఎస్సై నాగరాజు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పుడమి తల్లిని కాపాడుకోవాలి



కోట,ఏప్రిల్ 22 ప్రభాతవార్త : నేలమ్మ.. నేలమ్మ.. నీకు వేల వేల వందనాలమ్మా.. అంటూ భూమాత గొప్పతనాన్ని తన గీతం ద్వారా హృద్యంగా ఆవిష్కరిం చారో కవి. గునపంతో తవ్వినా.. యంత్రాలతో విధ్వంసం సృష్టించినా ప్రజల మేలే కోరు తుంది. నేల తల్లి అందుకే సహనాన్నికి ప్రతీకగా పోలుస్తారు. నేడు ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా స్దానిక ఎంఆర్‌సి భవనంలో ఎఆర్‌డి సంస్ద చైర్మెన్ బషీర్ ఆద్వర్యంలో మండలంలోని జల సంఘం అధ్యక్షులకు, ప్రజా ప్రతినిధులకు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమిపై వింధ్వసం పెచ్చరిల్లితే కష్టమేనని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారని చెప్పారు. జలాలన్ని ఒడిసి పట్టేందుకు వేల గజాల్లో భూమిని తవ్వేస్తున్న అదికారులు పట్టించుకోవడం లేదన్నారు నీరు,గాలి, భూమి కాలుష్యం కోరల్లో చిక్కుకోవడంతో జీవుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రధానంగా నేల వివిధ రూపాల్లో కాలుష్యమవుతోందన్నారు. పర్యావరణ సంతులనాన్ని పరిరక్షించి జవరాశి సంరక్షణకు పటిష్టమైన కార్యచంణ అవసరం అన్నారు. అనంతరం ప్రభుత్వ కార్యాలయాల ప్రాంణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జీలీల్ ఆహ్మద్ జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి తీగల సురేష్‌బాబు. పలగాటి భాస్కర్ రెడ్డి,జితేంద్రరెడ్డి, కోత్తపాళెం జలసంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి, వెంకన్నపాళెం సర్పంచ్ కె.మదుయాదవ్,

## సరసమైన ధరలకే స్దలాలు



వాకాడు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : వాకాడు గ్రామంలోని మొట్టమొదటిసారి 13 ఎకరాలలో నూతనంగా శ్రేయ ఇంప్రా డెవలపర్స్ వారి వేద ఇటరనియ మెగా వెంచర్ లాంచింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రేయ సంస్ద ఎండి డాక్టర్ బాబు అగస్టీన్ తెలిపారు. మంగళవారం వాకాడు గ్రామంలోని నూతనంగా ఏర్పాటుచేసిన శ్రేయ లేఔట్ లోని స్ధానిక విలేకరులతో శ్రేయ సంస్థ ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రేయ రియల్ ఎస్టేట్, ఇన్ప్రా డెవలపర్స్ సంస్థ ఎండి డాక్టర్ బాబు అగస్టీన్ మాట్లాడుతూ వాకాడు నుండి దుగరాజపట్నం వెళ్లే రోడ్డులో వాకాడులో తుడా అప్రూవ్డ్ లేఔట్ లో ప్రభుత్వ నిబంధన ప్రకారం లేవుట్ ఆధునీకరణంగా నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు, లేవుట్లో విలాసవంతమైన రోడ్లు, పార్కులు, నాలుగు దిక్కుల పార్కింగ్ రోడ్లు సుందర వదనంగా నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. బుధవారం తెలుగు ఇండస్ట్రీ ఆస్కార్ విన్నర్ ప్రముఖ రచయిత, సింగర్ శ్రేయ సంస్థ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న చంద్రబోస్, ప్రముఖ స్టార్ హీరోయిన్స్ ప్రియా హెగ్డే మరో హీరోయిన్ అనన్య నాగల ఇండస్ట్రీ ప్రముఖులు శ్రేయ ఇంప్రా డెవలపర్స్ వారి వేద ఇటరనియ మెగా వెంచర్ లాంచింగ్ చేయడానికి వస్తున్నారన్నారు, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ఆహ్వానితులేనని అన్నారు. ఈ లేఔట్‌లో ప్రతి ఒక్కరికి అందుబాటులో సరసమైన ధరలకే ప్లాట్లు విక్రయిస్తున్నామన్నారు. ముఖ్యంగా 23 తేదీ నుండి 24 తేదీ వరకు కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి ఒక అంకణం నుండి 5000 రూపాయలు డిస్కౌంట్ వస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం జరిగే ఈవెంట్లో తెలుగు ఇండస్ట్రీ నుంచి వచ్చిన హీరోయిన్స్ సందడి చేస్తారని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రేయ సంస్థ ప్రతినిధులు బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ అభివృద్ధికి రైతుల్ని భాగస్వాముల్ని చేయండి



శ్రీకాళహస్తి,ఏప్రిల్ 22 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని ఏపి సీడ్స్ కార్పొరేషన్‌పై ఇటీవల కాలంలో రైతుల్లో అసంతృప్తి చోటు చేసుకుంటుందని స్థానిక నాయకులు ఎపిసీడ్స్ చైర్మెన్ మన్నే సుబ్బారెడ్డికి విన్నవించారు. మంగళవారం చైర్మెన్ శ్రీకాళహస్తిలోని ఎపిసీడ్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ మనుగడ, ఇక్కడ విత్తనాభివృద్ధికి చేపడుతున్న చర్యలు, రైతులు అందిస్తున్న విత్తనాలు, రైతులకు అందిస్తున్న విత్తనాల రకాల గురించి చైర్మెన్ సీడ్స్ అధికారులతో చాలాసేపు చర్చించి, రికార్డులను పరిశీలించారు. గోదాములో ఉన్న విత్తనాలను వాటి శుద్ధికి సంబంధించిన ప్రణాళికలను అడిగితె లుసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకుడు మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యానాయుడు మాట్లాడుతూ సుమారు 45 సంవత్సరాల వయస్సు కల్గిన సంస్థను నమ్ముకుని హమాలీలు మనుగడ సాగిస్తున్నారని వారికి పని దినాలు కల్పించాల్సిన అధికారులు ఉన్న సిబ్బందిని పనికి రావద్దని ఐదు మంది మాత్రమే చాలని సూచించటాన్ని చైర్మెన్ దృష్టికి తెచ్చారు. రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను అందించి వారి నుంచి తిరిగి తీసుకో వాలని అధికారుల పర్యవేక్షణ పెరగాలని కోరారు. ఎపిసీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ సుబ్బారెడ్డి సీడ్స్ కార్పొరేషన్ కు వచ్చినపుడు ఇక్కడ పని చేస్తున్న హమాలీ సంఘ నాయకులు నాంబాకు ఈశ్వరరెడ్డి, పరుకూరు మునెయ్య, గురవయ్య, మోహన్‌రెడ్డికలసి తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. వారి బాధలను విన్న చైర్మెన్ మీ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తానని కార్పొరేషన్ సమావేశంలో ఉన్నతా ధికారులతో చర్చిస్తామంటూ భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో కార్మికులకు ఎలాంటి నష్టం జరగదని రైతులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

## నియోజకవర్గంలో పరిశ్రమలు నెలకొల్పండి : ఎమ్మెల్యే



పుత్తూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : నియోజకవర్గంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రావాలని చెన్నైలోని అంబత్తూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులను ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ కోరారు. మంగళవారం రాష్ట్ర సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఆయన పారిశ్రామిక ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలోని విజయపురం మండలం కోసల నగరంలో సుమారు 2,500 ఎకరాల భూమిని రాష్ట్ర పారిశ్రామిక, మౌలిక సదుపాయాల సంస్థ సేకరించిందని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని తెలిపారు. పరిశ్రమల సంస్థ ఉన్నతాధికారులు కోసలనగరంలో సేకరించిన భూములను పరిశీలించారన్నారు. జాతీయ రహదారితో పాటు బెంగళూరు హైవే పనులు జోరుగా జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గం నుంచి చెన్నై, ఎన్నూరు పోర్టులకు రోడ్ నెట్ వర్క్ కూడా బాగుందన్నారు. పారిశ్రామిక వాడలో రోడ్లు, నీరు, విద్యుత్ తదితర మౌలిక సదపాయాల ఏర్పాటుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఈ నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటుకు నగరి నియోజకవర్గం చాలా అనువైన ప్రాంతమని పారిశ్రామిక సంస్థ ప్రతినిధులకు వివరించారు.

## ఆధ్యాత్మాక భావంతో సప్తగిరుల ప్రదక్షిణ

తిరుమల,ఏప్రిల్ 22 ప్రభాతవార్తప్రతినిధి: సమాజంలో చోటుచేసుకుంటున్న పరిణామాలతో యువతను ఆధ్యాత్మికవైపు నడిపించేలా భక్తిభావం పెంపొంది ంచేందుకు సప్తగిరుల ప్రదక్షిణ ఆధ్యాత్మిక కార్యక్రమం చేపట్టినట్లు పీఠాదిపతి నరసింహ సింహయాజులు తెలిపారు. తిరుపతిలోని భారతీయ విద్యాభవన్ ప్రాంగణం నుండి మంగళవారం ఉదయం తిరుమల సప్తగిరుల ప్రదక్షణ కార్యక్రమం ప్రారంభించారు. మాజీకేంద్రమంత్రి ఫగ్గన్‌సింగ్‌కులస్థి, టిటిడి బోర్డుసభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి, ఐఎంఎ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు, బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపీనాథరెడ్డి, పట్టణ ప్రముఖులు పాల్గొని ర్యాలీతో నడిచారు. కార్య నిర్వాహకుడు సి.ఆదినారాయణ, పి.సచ్చిదానంద, ఎం.హనుమంత్ నాయక్ పాల్గొన్నారు. తిరుపతి నుండి మొదలైన ఈ సప్తగిరుల ప్రదక్షణ భాకరాపేట, రాయచోటి, రాజంపేట మీదుగా తిరుపతి కపిలతీర్థం వద్ద కొండ హారతితో ముగిసింది. కాగా సప్తగిరుల ప్రదక్షణకు ఆయా ప్రాంతాల్లో ప్రజలు నీరాజనం పలికారు.

## మే 13, 14న చిత్తూరు గంగ జాతర



చిత్తూరుటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : చిత్తూరు గంగ జాతర మే 13,14 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సీకే బాబు సతీమణి సి.కె.లావణ్య పేర్కొన్నారు. చిత్తూరు గంగ జాతర ఏర్పాట్లు సంబంధించి మంగళవారం పొన్నియమ్మగుడిలో లావణ్య ఇతర ఆలయ నిర్వాహకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ చిత్తూరు గంగ జాతరకు వందల సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. తమిళనాడుతో పాటు కర్ణాటక రాష్ట్రాలలో కూడా చిత్తూరు గంగ జాతరకు విశేష ప్రాధాన్యం ఉందన్నారు. మే 13న ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త సికే బాబు గంగ జాతరను ప్రారంభిస్తారు అన్నారు. మే 14న అమ్మ వారి నిమజ్జనం జరుగుతుందన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించండి డిసిహెచ్

సదుం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ప్రభుత్వ వైద్యశాలకు వైద్యం కోసం వచ్చే రోగులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని డిసిహెచ్ఎస్ పద్మాంజలి దేవి అన్నారు. మంగళవారం స్థానిక సదుం కమ్యూనిటీ ఆసుపత్రినీ ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రోజువారి హాజరు పట్టికను ఆమె పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని ఫార్మసీని పరిశీలించారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి రోగులు పట్ల అనుచితంగా ప్రవర్తించకుండా వారిని ప్రేమతో పలకరించి మంచి వైద్యం అందించి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. దీంతో పాటు ఆసుపత్రిలో పడకలపై వైద్యం అందుకుంటున్న రోగులతో ఆమె మాట్లాడారు. ఇప్పటి వరకు చేసిన పలు పరీక్షలకు సంబంధించిన రికార్డులను ఆమె పరిశీలించారు. వైద్యశాలకు పోస్టుమార్టం రూమ్ వసతి కల్పించి అందుకు సంబంధించిన వైద్యులను నియమించాలని మెడికల్ ఆఫీసర్ పుష్పకుమారి, సీనియర్ వైద్యులు ప్రసాద్‌రాజు, డిసిహెచ్ఎస్ దృష్టికి తీసుకువచ్చారు. ఇదే కాకుండ ప్రస్తుతం బదిలీపై వెళ్లిన వైద్యుల స్థానంలో వైద్యాధికారులను వెంటనే నియమించాలని ఆమె కోరారు. సమస్యలన్నింటిపై అధికారులతో చర్చించి సమస్య లేకుండా పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులు, హెడ్నర్స్ సుమంగళి, నర్స్ దీప, ల్యాబ్ టెక్నీషియన్ జగీదా, హాస్పిటల్ కమిటీ సభ్యురాలు రమాదేవి, సిబ్బంది హరీష్, కుమార్, ముని తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు కట్టుబడి ఉండాలి

**- సెట్విన్ ముఖ్య కార్యా నిర్వహణాధికారి మోహన్ కుమార్**



తిరుపతి క్రీడ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : నేటి యువతరం కాలుష్య నివారణకు కట్టుబడి ఉండాలని సెట్విన్ ముఖ్య కార్యా నిర్వహణాధికారి మోహన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రపంచ ధరిత్రి దినోత్సవంను డైక్టరేట్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్‌ఫేర్ అండ్ కల్చరల్ ఆఫైర్స్, ఎస్‌వి యూనివర్శిటీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సిహెచ్ అప్పరావ్ మాట్లాడుతూ భూమి మన ఇల్లు లాంటిదని భూమి నుంచే మనకు అవసరమైన నీరు, గాలి, ఆహారం అందుతుందని, ప్రస్తుతం అవి అన్ని కూడా కలుషితమైన మానవాళికి ప్రాణసంకటంగా తయారు అయినదని అన్నారు. అనంతరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. భూపతి నాయుడు మాట్లాడుతూ రైతు రసాయనిక ఎరువులు వాడకం వలన భూమిలోని పొటాషియం సాంద్రత కోల్పయి దిగుబడి అవుతున్న అహార ధాన్యాలలో నియంత్రణ కోల్పయి మానవుడు కొత్త కొత్త రోగాల ఎదుర్కోకొంటున్నాడన్ని అందువల్ల సెంద్రియ వ్యవసాయ పద్ధతులు అలవాటు చేసుకున్నట్లైయితే ఫలవంతమైన దిగుబడితో భూమి కాలుష్యం కాకుండా ఉత్పత్తి సాగు పెరుగుతుందని తెలియజేశారు. అనంతరం సెట్విన్ ముఖ్య కార్యానిర్వహణాధికారి కె.మోహన్ కుమార్ మాట్లాడుతూ సమస్త జీవి కోటి భారాన్ని మోసేది భూమి మరి ఇలాంటి భూమి పరిరక్షణపై ఎంత మందికి అవగాహన వుంది అంటే సమాధానం శూన్యం, పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు హాని కలిగించకుండా ఉంటే చాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ యూనివర్శిటీ కోఆర్డినేటర్ డా. పి.వివేక్, ఎస్వీ యూనివర్శిటీ డైక్టరేట్ ఆఫ్ స్టూడెంట్స్ వెల్‌ఫేర్ అండ్ కల్చరల్ ఆఫైర్స్ ప్రొ.మురళీధర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఓవియస్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు, కళాశాల అధ్యాపక బృందం, సెట్విన్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహారాజపురంలో మద్యం షాపు వద్దంటూ ధర్నా

విజయపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండలంలోని మహారాజపురంలో మద్యం షాపు వద్దంటూ మంగళవారం మద్యం షాపు ఎదుట మహారాజపురం వాసులు ధర్నా నిర్వహించారు. మద్యం షాపులతో పాటు భారీ ఎత్తున బార్‌లను తలపించే విధంగా ధాబాలు ఏర్పాటు చేసుకోవడం ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్యంను అనధికారికంగా రాత్రి, పగలు తేడా లేకుండా విక్రయించడంతో దారిలో ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.